


2 లో

## ఏడు వందల చపాతిలు చేయించింది వాస్తవమే

- ఐ టి డి ఎ పి ఓ రవీంద్రారెడ్డి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 06 మంగళవారం సంపుటి : 28 సంచిక : 187

### సర్పంచ్ ఆగడాలను అరికట్టాలని

# రైతుల ధర్నా





అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బోడపాడు వైకాపా సర్పంచ్ ముక్కమల్ల వెంకట రమణారెడ్డి ఆగడాలను అరికట్టాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో సోమవారం రైతులు ధర్నాకు దిగారు. గత ఐదేళ్లుగా తమను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడని సబ్ కలెక్టర్ కార్యాలయానికి పురుగు మందు డబ్బాలతో వచ్చారు. తమ కుటుంబ సభ్యులు, గ్రామంలో ప్రజల మధ్య గొడవలకు కారణమయ్యాడని ఆరోపించారు. ఇప్పుడైనా అతనిపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు విన్నవించారు.

# పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 2 లో

# నిజానిజాలు తెలుసు కునేందుకు గురుకుల పాఠశాలలో పర్యటించిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: విద్యార్థులతో చపాతీలు చేయించిన సంఘటన లో నిజానిజాలు తెలుసుకునేందుకు ఆకస్మికంగా ఎరిక్షన్ బాబు గురుకుల పాఠశాలలో పర్యటించారు.ఓ విలేకరి, వార్డెన్ కు జరిగిన లోపభూయిష్టమైన పనికి కారణమే ఈ నాటకీయ పరిణామం, టీడీపీపై నిందలు మోపడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వ్యవహారిస్తున్నారు.నిన్న మీడియాలో ప్రచురించిన కథానాల గురించి నిజనిర్ధారణకై యర్రగొండపాలెం పట్టణంలోని గురుకుల పాఠశాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆకస్మికంగా పర్యటించారు.ఈ విషయమై విద్యార్థులు, వార్డెన్, ప్రిన్సిపాల్, వాచ్ మెన్, ఉపాధ్యాయులతో విషయం అడిగి తెలుసుకున్నారు. ఓ వైసీపీ మీడియా ప్రతినిధి వార్డెన్ కి డబ్బు అడగటంతో సయోధ్యకు రాని వార్డెన్ పై అబద్దపు నింద వేయాలనే ఉద్దేశంతోనే ఆ విలేకరి పిల్లలకు ఈ విధంగా చేయమని ఆదేశించాడని, దానికి తోడు ఆ సమయంలో ఇద్దరే వంట మనుషులు అందుబాటులో ఉండటంతో చిన్నపిల్లల ఆకలి దృష్టిలో ఉంచుకుని పాఠశాలలోని 7గురు 9వ తరగతి విద్యార్థులు తామే స్వచ్ఛందంగా చపాతీలు చేసేందుకు ముందుకు వచ్చామని విద్యార్థులే తెలిపారు.టీడీపీ ప్రభుత్వంపై నిందలు మోపడమే పనిగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. మొన్న గుర్రపుశాలలో జరిగిన ఘటనపై ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి టీడీపీ వారి దాడిలో గాయపడటం అనిచెప్పటం తాటిపర్తి కి సిగ్గుచేటని తెలిపారు. అదే విధంగా చాట్లమడలో జరిగిన అన్నదమ్ముల గొడవను టీడీపీ కి ఆపాదించడం హేయమైన చర్యగా తెలిపారు. తాటిపర్తి చంద్రశేఖర్ టీడీపీపై ఎన్ని అబద్ధాలు మోపిన నిజానిజాలను ఎప్పటికి దాచలేరని అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి నీచమైన రాజకీయం మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితావు పలికారు.యర్రగొండపాలెం గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన కూడా కావాలనే కుట్రలో భాగంగా వైసీపీ ప్రీ ప్లాన్ గా చేయించిందేనని మండిపడ్డారు. అంత పక్కా ప్రణాళికతో చేయడంతోనే ఇలాంటి ఘటన చేయించారని తెలిపారు. టీడీపీ పై నిందలు వేసినంత మాత్రాన వైసీపీ చెప్పిన అబద్ధాలు నిజాలు అవ్వవని ఎరిక్షన్ బాబు తెలిపారు.

## ఏడు వందల చపాతిలు చేయించింది వాస్తవమే

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలలో చిన్నారి విధ్యార్ధులతో 7 వందల చపాతిలు చెయించింది వాస్తవమే నని ఐ టి డి ఎ పి ఓ రవీంధ్రారెడ్డి తెలిపారు.పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాలకు తనీఖీకి వచ్చిన ఆయన సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే విధ్యార్ధులతో చపాతీలు చేయించిన విషయంలో వార్డెన్ కు మెమో ఇచ్చామని విచారణలో నిజానిజాలుతేల్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.సిబ్బంది విధ్యార్దులను చదువుకే పరిమితం చెయాలి తప్ప ఇలా వెట్టి చాకీరి చెయించడం తప్పుఅని అన్నారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా డయాలసిస్ సెంటర్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి డయాలసిస్ సెంటర్ ని పరిశీలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెనుకబడిన గిద్దలూరు ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు లేకపోవడాన్ని గుర్తించి, డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయడంజరిగిందన్నారు. గతంలో డయాలసిస్ రోగులు, డయాలసిస్ చేయించుకోవాలంటే మార్కాపురం, నంద్యాల వెళ్లవలసిన పరిస్థితి ఉండేదని అన్నారు. అలానే గిద్దలూరుప్రభుత్వ ఆసుపత్రిని వందల పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి మన ప్రాంతాల సమస్యలను తీసుకువెళ్లి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డా. సూరిబాబు, డా. ఆదాం, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, నగరపంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య మరియు పట్టణ కౌన్సిలర్లు, ఎన్డీయే కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## లక్ష్మీచెన్నకేశవస్వామి వారిని దర్శించుకున్న నూతన తహసిల్దార్





అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి వారిని మండల నూతన తహాశీల్దార్ కె చిరంజీవి దర్శించుకున్నారు. ఆలయ ఈవో, సిబ్బంది తహసిల్దార్ కు స్వాగతం పలికారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి గా వక్కలగడ్డ సురేష్



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణానికి చెందిన యువ వ్యాపారవేత్త, కాంట్రాక్టర్ వక్కలగడ్డ సురేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గా ఎన్నికయ్యారు. ఈనెల 11 వ తేదీ న ఒంగోలు లో జరిగే కార్యక్రమంలో సురేష్, కోశాధికారి గా ప్రమాణస్వీకారం చేయనున్నారు.జిల్లా కోశాధికారి గా సురేష్ ఎంపిక కావడం పట్ల ఆయన మిత్రులు,పట్టణ ఆర్యవైశ్య యువకులు శుభాకాంక్షలు తెలిపారు.

## బ్యాంకు లో మంటలు




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణం లోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో ఏసీ షార్ట్ సర్క్యూట్ వలన స్వల్ప మంటలు చెలరేగాయి. సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను ఆర్పివేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని పలు సూచనలను చేశారు.అధికారి రామకృష్ణ మంటలకు కారణాలను పరిశీలించారు.




## తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన హరిబాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:యర్రగొండపాలెం మండలం నూతన తహసిల్దార్ గా ఎం హరిబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ,తన పరిధిలో సాధ్యం అయ్యే సమస్యలు పరిష్కరిస్తా అని అన్నారు. నూతన తహసీల్దార్ ను కార్యాలయం సిబ్బంది, వీఆర్ఓ లు అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారెడ్డి



అగ్ని న్యూస్,పొదిలి : మండల తహసిల్దారు గా ఎం వి కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు..ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కృష్ణారెడ్డి కి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు.. తహ సిల్దార్ ను కలిసిన వారిలో  ఇంచార్జి ఆర్ ఐకే సుబ్బారావు వీఆర్వోలు తదితరులు ఉన్నారు. అనంతరం తహశీల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తా అని అన్నారు.

## ముర్రు పాలు బిడ్డకు టీకా వంటివి




అగ్ని న్యూస్, మార్కాపురం: ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ సి డి పి ఓ సుశీల ఆధ్వర్యంలో పట్టణంలోని 42, 43, 44 అంగన్వాడి కేంద్రాలు గాంధీ బజారులో గల అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను గురించి సూపర్వైజర్ రమాదేవి తల్లులకు వివరించారు. అనంతరం సచివాలయ ఏఎన్ఎం నాగమణి మాట్లాడుతూ పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు తాగించటం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ముర్రు పాలు బిడ్డకు టీకా వంటిదని తప్పనిసరిగా 24 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని దీనితోపాటు పిల్లలకు అనుబంధ పోషకాహారం ఇస్తే ఆరోగ్యంగా ఉంటారని కార్యకర్తలు వెంకటరత్నం, పద్మావతి, ధనలక్ష్మి లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## సాగర్ 6 గేట్లు ఎత్తివేత

అగ్ని న్యూస్,మాచర్ల:  నాగార్జునసాగర్ 5 ఫీట్ల మేర 6 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి 5 వేల క్యూసెక్కుల చొప్పున 30 వేల క్యూసెక్కుల నీటి విడుదల అవుతుంది.శ్రీశైలం నుంచి వచ్చే వరద అంచనా వేసి గేట్ల సంఖ్య పెంచే అవకాశం.ఇప్పటికే కృష్ణా పరీవాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు.

## విధి నిర్వహణలోనూ బినామీలు




- ఒకరి పని ఇంకొకరితో చేయిస్తున్న వైనం

అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని అనుములవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత్రి వాచ్ మెన్ తన డ్యూటీ తను చేయకుండా ఇంకొకరితో డ్యూటీ చేయిస్తున్నారు.రాత్రివాచ్ మెన్ డ్యూటీ చేసే వారికి నెలకు దాదాపుగా 70 వేల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకొంటూ ఒక ప్రయివేట్ వ్యక్తికీ నెలకు 5000 రూపాయలు జీతం ఇచ్చి డ్యూటీ చేయిస్తున్నారు ఇందులో హెడ్ మాస్టర్ కూడ తన వాటా తను తీసుకొని బంట్రోతు కింద ఇంకో బంట్రోతును పెట్టి డ్యూటీచేయిస్తున్నారు. దీంతో హెడ్ మాస్టర్ సైతం ఆయన చేసే డ్యూటీని కూడ ఇంకొకరితో చేయిస్తున్నాడు.ఇటీవల ఈ స్కూల్ లో డిజిటల్ బోర్డు ను కూడ ఎవరో పగులగొట్టారు.దీనిపై పెద్ద రాద్ధాంతం కూడ జరిగింది. ప్రభుత్వం నియమించిన నైట్ వాచ్ మెన్ కాకుండా 5000 రూపాయలు ఇచ్చి ఇన్ లీగల్గా పెట్టుకొన్న వాచ్ మెన్ ఈ విషయం పై పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేసాడని వినికిడి.రాచర్ల మండల ఎం ఈ ఓ అనుమలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏమి జరుగుతోందో ఒక సారి గమనించాలని, ఒకరు చేయాల్సిన డ్యూటీ ఇంకొకరు ఎలా చేస్తున్నా ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. హెడ్ మాస్టర్  ఇందులో తమరి వాటా ఎంత?అని మీకు తెలిసిన వారు ఎవరైనా ఎల్ఉంటే హెడ్ మాస్టర్ గా పెట్టి డ్యూటీ చేయించండి సరిపోతుందనీ,వ్యవస్థలు ఏంటి ఇంత దారుణంగా ఉన్నాఏంటని ప్రశ్నించారు.

## మంత్రి టీజీ భరత్ కు శుభాకాంక్షలు తెలిపిన వక్కలగడ్డ



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనను కలిసిన రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చం అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వక్కలగడ్డ వెంట మార్కాపురం నాయకులు బొంతల సుధీర్,పెరుమాళ్ళ నారాయణ తదితరులు ఉన్నారు.

# విలువల తో కూడిన విద్య మా లక్ష్యం





- కరస్పాండెంట్ కృష్ణ చైతన్య
- కిట్స్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం

అగ్ని న్యూస్, మార్కాపురం: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం రోజున మొదటి సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య పాల్గొని మాట్లాడుతూ కళాశాలలో అత్యున్నతమైన సాంకేతికతో కూడిన విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. కిట్స్ కళాశాలలో చదివేందుకు ఎంపిక చేసుకున్న ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే ప్రతి ఒక్క తల్లిదండ్రులు కూడా నెలలో ఒకసారి అయినా కాలేజీకి వచ్చి మీ అమ్మాయి,మీ అబ్బాయి కాలేజీకి సక్రమంగా వస్తున్నారా లేదా అని కనుక్కోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు కళాశాలకు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై అధ్యాపకులు బోధించే పాఠాలను విని 100% ఉత్తీర్ణత సాధించాలని జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బీటెక్ లో ఉండే విధి విధానాలు అకాడమిక్ యాంటీ ర్యాగింగ్ చట్టాల గురించి వివరించారు. మా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మీరు ఎంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగ నాయకులు,కళాశాల ఏవో బి ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



- సూపర్వైజర్ లక్ష్మీదేవి

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సూపర్ వైజర్ లక్ష్మీ దేవి ఆధ్వర్యంలో పెద్దారవీడు ఎస్సీ పాలెం అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ఆవశ్యకతను గురించి సూపర్వైజర్ లక్ష్మీదేవి తల్లులకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రుపాలు తాగించటం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ముర్రు పాలు బిడ్డకు టీకా వంటిదని తప్పనిసరిగా 24 నెలల వరకు తల్లిపాలు పట్టించాలని దీనితోపాటు పిల్లలకు అనుబంధ పోషకాహారం ఇస్తే ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు అన్నమ్మ నాగమ్మ, దుర్గ , సావిత్రి,హెల్పర్ లు,ఆశ వర్కర్ లు, తల్లులు పాల్గొన్నారు.

# మండల పరిధిలో గర్జిస్తున్న గ్రామ సింహాలు





## భయభ్రాంతులకు గురవుతున్న ఆయా గ్రామాల ప్రజలు

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని పలు గ్రామాలలో గ్రామ సింహాలైన కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో ఇప్పటికే పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వాటి ఇష్టానుసారంగా కరిచి హాస్పిటల్ పాలు చేసిన వైనం విధితమే. ఈ కాలంలో అధికంగా కుక్కలు గ్రామాలలో సంచరిస్తూ అధిక ఉత్పత్తిని చేసుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలోని, దరిమడుగు యాచవరం, రాయవరం, కంది వారి పల్లి, మాల్యవంతుని పాడు, భూపతి పల్లి , బొడిచర్ల, ఇడుపూర్ గ్రామాలలో అధికంగా వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గ్రామ సింహాలను పట్టుకొని దూర ప్రాంతాలకు తరలించవలసిందిగా ఆయా గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టత పై ప్రచారం




అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో సోమవారం యర్ర గొండ పాలెం మండలం లోని పెద్ద గుడి పాడు, గుర్రపుశాల, చెన్నారాయుడు పాలెం గ్రామాల్లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారము నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడి కి మాత్రమే ఊరేగింపు చేయాలని దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము... అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు, ఆయనను మాత్రమే అందరూ దైవం గా గుర్తించాలి అని ఊరిలోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేయడం జరుగుతుంది అని, పూర్వం శ్రీ కృష్ణాష్టమి 11 రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు. అని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక- ప్రబోధ సేవా సమితి కంభం కమిటీ అధ్యక్షుడు,సభ్యులు నర్రా శ్రీనివాస రెడ్డి,చేగిరెడ్డి రామకృష్ణా రెడ్డి, బలరామం, కాకర్ల శ్రీనివాసులు, జి.తిరుపతయ్య, కోటయ్య, టి.తిరుపతయ్య, కె.లక్ష్మీ, కె.రామకృష్ణ, కె.శ్రీదేవి, సి హెచ్ కృష్ణవేణి, బి.సరస్వతీ, బి.నారాయణ, కె.లక్ష్మీ కుమారి తదితరులు ప్రచారం లో పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గ్రామస్థాయి అధికారులకు సి సి ఆర్ సి కార్డ్ ల పై అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల: మండల తహసీల్దార్ ఆఫీస్ నందు గ్రామారెవెన్యూ అధికారులకు, గ్రామవ్యవసాయ సహాయకుల కు ఈ- పంట మరియు సి. సి. ఆర్. సి కార్డులు పైన అవగాహనా కార్యక్రమంసోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పంటలు వేసిన ప్రతి రైతు పొలాలను ఈ- పంట నమోదు చేయడం జరుగుతుంది. ఈ పంట నమోదు చేయడం వలన ప్రభుత్వం నుండి వచ్చు రాయితీలు పొందుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ సాలమ్మ మాట్లాడుతూ సి సి ఆర్ సి కార్డులు ఎవరికి కేటాయించి న టార్గెట్స్ ని అందరూ త్వరగా పూర్తి చేయాలనీ, ఈ పంట నమోదు జాయింట్ అజామాషి గా చేయాలనీ చెప్పడము జరిగింది. అలాగే ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఓ ప్రియాంక దీప్తి పంట కోత ప్రయోగా లు గురించి అవగాహనా కల్పించారు. ఈ అవగాహనా కార్యక్రమం లో గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామవ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# నాటు సారా స్థావరాలపై సెబ్ అధికారుల దాడులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ఓబులాపురం తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో సోమవారం నాటు సారా స్థావరాలపై సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేయడంతో పాటు 10 లీటర్ల నాటు సారాను ఓ ద్విచక్ర వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారు చేస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా మరో వ్యక్తి పరారైనట్లుగా సీఐ కొండారెడ్డి తెలిపారు.



## రైతు సమస్యల పై అగ్రికల్చర్ ఆఫీసర్ ను కలసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: రైతుల సమస్యలు ముఖ్యంగా వ్యవసాయ సీజన్ ప్రారంభం అయిరెండు నెలల అవుతున్నా సరైన వర్షపాతం నమోదు కాక రైతులు ఇబ్బందులు కల్తీ విత్తనాలు,నకిలీ పురుగు మందుల,బాధపడుతున్న వ్యవసాయదారుల సమస్యలు పరిష్కరించాలని గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ను బిజెపి నాయకులు కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధికి రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించాలని, విత్తనాలు ,పురుగుమందుల అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని,పురుగుమందుల నకిలీల అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పా రీ శ్రీనివాసులు,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## బైకుల దొంగలను అరెస్టు చేసిన పోలీసులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పోలీసులు పట్టణానికి చెందిన ఆవుల నవీన్ కుమార్, ఆవుల రాధాకృష్ణ, గొల్లపల్లి రంగ ప్రసాద్( బైక్ మెకానిక్) లను పట్టుకొని వారిని విచారించి వారి వద్ద నుంచి ఆరు బైక్లను స్వాధీనం చేసుకున్నారు ముద్దాయిలను గిద్దలూరు కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించారు. గిద్దలూరు అర్బన్ సీఐ వైవి సోమయ్య వారి సిబ్బంది ఏఎస్ఐ జిలాని సాహెబ్ హెచ్ సి శివారెడ్డి పి సి నాయబ్ రసూల్ అబ్దుల్ సాహెబ్, రామయ్య మరియు సుధారావులను ,ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించారని గిద్దలూరు అర్బన్ సీఐ వైవి సోమయ్య తెలిపారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth

06 మంగళవారం , ఆగష్టు 2024

# జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆఫీసులలో సీఎం , డిప్యూటీ సీఎం ఫోటోల పంపిణీ



అగ్ని న్యూస్, రాచర్ల : మండలంలోని జనసేన ఆధ్వర్యంలో రాచర్ల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి చిత్రపటాలను జనసేన ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం,డిప్యూటీ సీఎం అహర్నిశలు కష్టపడుతూ సంక్షేమాన్ని అందిస్తూ దానితో పాటు అభివృద్ధిని కూడా ఆకాంక్షిస్తూ అధికారం చేపట్టిన 60 రోజుల వ్యవధిలోనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఇదేవిధంగా మరెన్నో అబివృద్ధి పనులు అందించాలని కోరుకుంటున్నానని అలానే గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి మండలాలలో సుడిగాలి పర్యటన చేస్తూ గిద్దలూరుని అభివృద్ధి చేయటానికి కష్టపడుతున్నారు. ఇలానే కూటమి ప్రభుత్వమైన జనసేన బిజెపి టిడిపి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. జనసేన ప్రజల పక్షాన సుపరిపాలన అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాచర్ల మండల జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి వెంకట్రావు, వేశ పోగు చిన్న, రామకృష్ణ చారి, షేక్ రసూల్, లంక జనార్ధన్, కన్ రాజుల రాజశేఖర్, బాలకోటేశ్వరరావు, గురు శేఖర్, అలిశెట్టి విజయ్, వేల్పుల రవితేజ, సలీం , చెంచయ్య, పాల్గొన్నారు.

# తహాశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి





అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండలం తహసిల్దారు గా కె.చిరంజీవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ను విఆర్ఓ లు, కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్చం అందచేసి అభినందించారు. అనంతరం ఆయన స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

